క్లుప్తంగా

23న బహిరంగ వేలం

హుజూర్‌నగర్ : హుజూర్‌నగర్ పరిధిలోని శ్రీవేణుగోపాల సీతారామచంద్రస్వామి బ్రహ్మోత్సవాలు వచ్చే నెల 4 నుంచి 8 వరకు జరగనుండడంతో ఆలయం వద్ద తైబజార్, కొబ్బరి కాయలు అమ్ముకునేందుకు 24న బహిరంగ వేలం నిర్వహించనున్నట్లు ఆలయ ఈఓ కొండారెడ్డి శుక్రవారం తెలిపారు. వేలంలో పాల్గొనేవారు నిర్ణీత డిపాజిట్ చెల్లించాలని పేర్కొన్నారు. ఇతర వివరాలకు దేవస్థాన కార్యాలయంలో సంప్రదించాలని కోరారు.

నేడు మునగాల మండల సర్వసభ్య సమావేశం

మునగాల : మునగాల మండల పరిషత్ కార్యాలయంలో శనివారం ఉదయం 11 గంటలకు ఎంపీపీ ఎలక బిందు అధ్యక్షతన మండల పరిషత్ సర్వసభ్య సమావేశం నిర్వహించనున్నట్లు ఎంపీడీఓ బి.వెంకటేశ్వర్లు శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సమావేశానికి మండల స్థాయి అధికారులు, సర్పంచ్‌లు, ఎంపీటీసీలు విధిగా హాజరు కావాలని కోరారు. అధికారులు మూడు నెలల నివేదికతో హాజరు కావాలన్నారు.

సేవాలాల్ జయంతిని సెలవు దినంగా ప్రకటించాలి

అనంతగిరి : సేవాలాల్ జయంతిని ప్రభుత్వ సెలవు దినంగా ప్రకటించాలని ఎల్‌హెచ్‌పీఎస్ కోదాడ నియోజకవర్గ అధ్యక్షుడు గుగులోత్ రామునాయక్ కోరారు. ఈమేరకు శుక్రవారం కోదాడ ఆర్డీఓ కిషోర్ కుమార్‌కు వినతి పత్రం అందజేసి మాట్లాడారు. కార్యక్రమంలో కోటి యానాయక్, రాజు నాయక్, నందలాల్, రఘు నాయక్, కృష్ణానాయక్ తదితరులు పాల్గొన్నారు.

ఆర్థికసాయం అందజేత



ఆర్థికసాయం అందజేస్తున్న బ్రాంచ్ మేనేజర్, నరేష్, కౌన్సిలర్ మంగమ్మ

హుజూర్‌నగర్ : హుజూర్‌నగర్‌కు చెందిన సంగాపు మల్లికార్జున్ గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతున్నారు. విషయం తెలుసుకున్న ముత్తూట్ ఫైనాన్స్ బ్రాంచ్ మేనేజర్ నరేష్, కౌన్సిలర్ దొంగర మంగమ్మ వీరారెడ్డిలు శుక్రవారం అతనికి వైద్యఖర్చుల నిమిత్తం రూ.18 వేల ఆర్థికసాయం అందజేశారు. కార్యక్రమంలో బ్రాంచ్ సిబ్బంది సాయి, గాబుల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

మృతుని కుటుంబానికి బియ్యం..

గరిడేపల్లి : మండలంలోని కీతవారిగూడెం గ్రామానికి చెందిన ఎస్‌కే అజీజ్‌మియా ఇటీవల అనారోగ్యంతో మృతి చెందారు. విషయం తెలుసుకున్న ఓజో ఫౌండేషన్ చైర్మన్ పిల్లుట్ల రఘు బాధిత కుటుంబానికి క్వింటా బియ్యాన్ని శుక్రవారం ఆ ఫౌండేషన్ సభ్యుల ద్వారా అందజేశారు. కార్యక్రమంలో సభ్యులు యల్లావుల శివశంకర్, నాగులుమీర, సైదులు, పాలవ్వాయి మధు తదితరులున్నారు.


వృద్ధాశ్రమంలో అన్నదానం

మునగాల : మండలంలోని ముకుందాపురం శివారులో గల ఇందిర అనాథ వృద్ధాశ్రమంలో శుక్రవారం మండలంలోని ఆకుపాముల గ్రామానికి చెందిన పోలంపల్లి పాపారావు–రోహిణి దంపతుల కుమార్తె ఉదాంతిక పుట్టిన రోజు సందర్భంగా మానసిక దివ్యాంగులు, వృద్ధులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. అనంతరం కేక్ కట్ చేశారు. కార్యక్రమంలో బీసీ విద్యార్థి సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు పోలంపల్లి సుధాకర్‌గౌడ్, నాయకులు అలవాల నరేష్, కేశగాని రమేష్, పోలంపల్లి ఉపేందర్, సురగాని పరుశరాం, కోరుట్ల దినేష్, సట్టు కోటేశ్వరరావు, సురగాని నరేష్, మని, ఆకాష్ పాల్గొన్నారు.

ఘనంగా సహస్ర కుంకుమార్చన

హుజూర్‌నగర్‌రూరల్ : మండలంలోని బూరుగడ్డలో ఉన్న శ్రీఆదివరాహ లక్ష్మీనర్సింహ వేణుగోపాలస్వామి దేవాలయంలో శుక్రవారం సహస్ర కుంకుమార్చన నిర్వహించారు. ఈ సందర్భంగా ఉదయం సుప్రభాత సేవ, ఆరాధన, అష్టోత్తరం, సేవాకాలం, అమ్మవారికి పంచామృతాలతో అభిషేకం, అలంకరణ, సహస్ర కుంకుమార్చన తదితర కార్యక్రమాలను శాస్త్రోక్తంగా నిర్వహించారు.ఆలయ కార్యనిర్వహణాధికారి ఎంపీ లక్ష్మణరావు, కిరణ్‌కుమార్‌గౌడ్, రమేష్, ఉపేందర్, అర్చకులు పాల్గొన్నారు.

మోడల్ స్కూల్స్ టీచర్ల బదిలీలు చేపట్టాలి



క్యాలెండర్ ఆవిష్కరిస్తున్న ఉపాధ్యాయులు

నడిగూడెం : మోడల్ స్కూల్ టీచర్ల బదిలీలు, ప్రమోషన్లు తక్షణమే చేపట్టాలని టీఎస్ఎమ్ ఎస్‌టీఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు పులిపాటి క్రాంతి కోరారు. శుక్రవారం మండలంలోని కరివిరాల మోడల్ స్కూల్‌లో తెలంగాణ స్టేట్ మోడల్ స్కూల్స్ టీచర్స్ ఫెడరేషన్ క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. గత 10 ఏళ్లుగా ఒకే చోట పనిచేస్తున్న టీచర్లు బదిలీ, ప్రమోషన్లు చేట్టాలని అన్నారు. ప్రభుత్వ ఉపాధ్యాయులు బదిలీల ప్రక్రియ మాదిరిగానే తమకు కూడా ఈవిధంగా బదిలీలు చేపట్టాలని అన్నారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు షరీఫ్, జానీ, వీరబాబు, రామకృష్ణ, శ్రీనివాస్, రవీందర్‌రెడ్డి, లింగరాజు, సంపత్, సుభాషిణి, జ్యోతి, భాగ్యలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

నిధులొచ్చి ఏడాదైనా..

కోదాడలో ప్రారంభం కాని ప్రధాన రహదారి పనులు

- సకాలంలో బిల్లులు రావడంలేదని ముందుకు రాని కాంట్రాక్టర్లు
- రంగా థియేటర్ నుంచి ఖమ్మం క్రాస్ రోడ్డు వరకు గుంతలు
- అవస్థలు పడుతున్న వాహనదారులు



కోదాడ పట్టణంలోని చేపల మార్కెట్ ఎదుట గుంతలమయంగా రోడ్డు



గోల్డ్‌షాప్ బజార్ వద్ద..

కోదాడరూరల్ : కోదాడ పట్టణంలో ప్రధాన రహదారి గుంతలమయంగా మారింది. నిత్యం వందలాది మంది ప్రజలు ప్రయాణించే ఈ రోడ్డు పూర్తిగా ధ్వంసం కావడంతో వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఎక్కడ ఏ గుంత ఉందో తెలియక ఒక్కసారే బ్రేక్ వేస్తుండడంతో ద్విచక్ర వాహనదారులు అదుపుతప్పి కిందపడి గాయాలపాలవుతున్నారు. పట్టణంలోని రంగా థియేటర్ సెంటర్ నుంచి ఖమ్మం క్రాస్ రోడ్డు వరకు, రోడ్డుకు రెండు వైపుల ఇదే పరిస్థితి నెలకొంది. ఈ రోడ్డు మార్గ మధ్యలో చేపల మార్కెట్ వద్ద, గోల్డ్‌షాప్ వీధి, రామాలయం, వైఎస్సార్ విగ్రహం వద్ద రోడ్డు పూర్తిగా అధ్వానంగా మారింది. ఇక సూర్యాపేట రోడ్డులో కరూర్ వైశ్యా బ్యాంకు వద్ద నుంచి పెట్రోల్ బంకు వరకు రోడ్డు కూడా కంకర తేలడంతో ప్రయాణికులు తిప్పలు పడుతున్నారు.

రూ. 5 కోట్ల నిధులొచ్చినా..

కాగా, ఈ ప్రధాన రహదారిపైనే వివిధ శాఖల అధికారులు, స్థానిక ప్రజాప్రతినిధులు నిత్యం ప్రయాణిస్తుంటారు. అయితే వారికి కళ్లముందే గుంతలు కనిపిస్తున్నా, వారు సైతం అవస్థలు పడుతున్నా రోడ్లకు కనీస మరమ్మతులు చేపట్టకపోవడం శోచనీయమని పట్టణ ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ రోడ్డుపై నిత్యం ప్రమాదాలు జరగడంతో పాటు నడుం నొప్పులతో ఆస్పత్రుల చుట్టూ తిరగాల్సి వస్తోందని వాహనదారులు వాపోతున్నారు. అయితే కొమరబండ వైజంక్షన్ నుంచి కోదాడ పట్టణం ప్రధాన రహదారి మీదుగా దుర్గాపురం క్రాస్ రోడ్ వరకు 8.1 కిలో మీటర్ల రోడ్డుకు ప్రభుత్వం నుంచి రూ.5 కోట్ల నిధులు మంజూరు అ య్యాయి. కాగా ఈ రోడ్డు పనులు చేసేందుకు అనేక సార్లు టెండర్లు పిలిచారు. కానీ ప్రభుత్వం నుంచి బిల్లులు సకాలంలో రావడం లేదనే కారణంతో కాంట్రాక్టర్లు మందుకు రావడం లేదని తెలుస్తోంది.

రోడ్డుపై గుంతలు పూడ్చాలి

పట్టణంలోని ప్రధాన రహదారిపై గుంతలను పూడ్చాలి. రంగా థియేటర్ నుంచి ఖమ్మం క్రాస్‌రోడ్ వరకు ఉన్న రోడ్డుపై పెద్ద పెద్ద గుంతలు ఏర్పడి ప్రయాణం ఇబ్బందిగా ఉంది. అధికారులు వెంటనే స్పందించి గుంతలు పూడ్చి వాహనదారులకు ఇబ్బంది లేకుండా చూడాలి.

– కమతం వెంకటయ్య, వాహనదారుడు



రూ.5 కోట్ల నిధులు మంజూరు

కొమరబండ జంక్షన్ నుంచి కోదాడ పట్టణం మీదుగా దుర్గాపురం క్రాస్‌రోడ్ వరకు 8.1 కిలో మీటర్లకు రూ.5 కోట్ల నిధులు మంజూరయ్యాయి. మూడు, నాలుగు సార్లు టెండర్లు పిలిచారు. కానీ కాంట్రాక్టర్లు ముందుకు రాకపోవడంతో పనులు ప్రారంభం కాలేదు. త్వరలోనే కాంట్రాక్టర్‌ను ఒప్పించి నులు ప్రారంభించేందుకు చర్యలు తీసుకుంటాం.

– బి.సత్యనారాయణ, ఏఈ ఆర్‌అండ్‌బీ

ఎస్పీ కోటిరెడ్డికి మంత్రి సత్యవతి పరామర్శ



హనుమారెడ్డి చిత్రపటానికి నివాళులర్పిస్తున్న మంత్రి సత్యవతి రాథోడ్, తదితరులు

మునగాల : మండలంలోని మాధవరం గ్రామానికి చెందిన వికారాబాద్ ఎస్పీ నంద్యాల కోటిరెడ్డిని శుక్రవారం రాష్ట్ర గిరిజన, మహిళ, శిశు సంక్షేమ శాఖ మంత్రి సత్యవతి రాథోడ్ పరామర్శించారు. కోటిరెడ్డి తండ్రి హనుమారెడ్డి ఇటీవల అనారోగ్యంతో మృతి చెందారు. కాగా హనుమారెడ్డి చిత్రపటానికి ఆమె పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ హనుమారెడ్డి మృతి బాధాకరమన్నారు. మంత్రి వెంట ఎంపీపీ ఎలక బిందు, సర్పంచ్ నంద్యాల విజయలక్ష్మి, బీఆర్‌ఎస్ మండల పార్టీ కార్యదర్శి ఎలక వెంకటరెడ్డి, మండల నాయకులు ఎలక నరేందర్‌రెడ్డి తదితరులు ఉన్నారు.

సీపీఎం నేతల పరామర్శ..

ఎస్పీ కోటిరెడ్డి తండ్రి హనుమారెడ్డి చిత్రపటానికి సీపీఎం నాయకులు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం కోటిరెడ్డి కుటుంబాన్ని పరామర్శించారు. సీపీఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యుడు మేదరమెట్ల వెంకటేశ్వరరావు, జిల్లా కమిటీ సభ్యుడు దేవరం వెంకటరెడ్డి, మిట్టగణుపుల ముత్యాలు, కౌలు రైతు సంఘం రాష్ట్ర కమిటీ సభ్యుడు షేక్ సైదా, వ్యవసాయ కార్మిక సంఘం నాయకుడు ఆరె.రామృష్ణారెడ్డి, సీపీఎం మహబూబాబాద్ జిల్లా కార్యదర్శి సాదుల శ్రీనివాస్, కార్యదర్శివర్గ సభ్యుడు సోమయ్య పాల్గొన్నారు.

పాడి ఉత్పత్తితో రైతులు అభివృద్ధి : ఎమ్మెల్యే



జిల్లా పశుగణాభివృద్ధి సంస్థ క్యాలెండర్ ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే బొల్లం మల్లయ్యయాదవ్

చిలుకూరు : రైతులు వ్యవసాయంతో పాటు పాడి ఉత్పత్తిపై ఆధారపడినప్పుడే ఆర్థికంగా అభివృద్ధి చెందొచ్చని ఎమ్మెల్యే బొల్లం మల్లయ్యయాదవ్ అన్నారు. శుక్రవారం కోదాడ ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో జిల్లా పశుగణాభివృద్ధి సంస్థ నూతన సంవత్సర క్యాలెండర్‌ను ఆయన ఆవిష్కరించి మాట్లాడారు. కార్యక్రమంలో డీఎల్‌డీఏ డైరెక్టర్ కస్తూరి నర్సయ్య, డీసీసీబీ డైరెక్టర్ కొండా సైదయ్య, జెడ్పీ కోఆప్షన్ సభ్యుడు జానిమియా, మాజీ ఎంపీపీ బజ్జూరి వెంకటరెడ్డి, రైతు సమన్వయ సమితి మండల అధ్యక్షుడు దొడ్డా సురేష్‌బాబు, మాజీ జెడ్పీటీసీ భట్టు శివాజీనాయక్, సొసైటీ చైర్మన్ అలసకాని జనార్దన్, దూదియాతండా సర్పంచ్ నందలాల్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ వాస్తురేఖ నాగేశ్వరరావు పాల్గొన్నారు.

మట్టపల్లి అనువంశిక ధర్మకర్తలకు మాతృవియోగం



అనసూయమ్మ (ఫైల్)



హుజూర్‌నగర్ : అనసూయమ్మ మృతదేహంపై పూలమాల వేస్తున్న మాజీ ఎమ్మెల్యే పద్మావతి

మఠంపల్లి : ప్రసిద్ధిగాంచిన మట్టపల్లి శ్రీలక్ష్మీనరసింహస్వామి మహాక్షేత్రం చైర్మన్ దివంగత చెన్నూరు నరసింహారావు సతీమణి, ప్రస్తుత అనువంశిక ధర్మకర్తలు చెన్నూరు మట్టపల్లిరావు, విజయ్‌కుమార్‌ల మాతృమూర్తి చెన్నూరు అనసూయమ్మ (83) శుక్రవారం హుజూర్‌నగర్‌లోని వారి స్వగృహంలో మృతి చెందారు. ఆమెకు ముగ్గురు కుమారులు, ఇద్దరు కుమార్తెలు ఉన్నారు. కాగా అనసూయమ్మకు సుదీర్ఘకాలంగా మట్టపల్లి దేవాలయంతో అనుబంధం ఉంది. దీంతో ఆమె మరణ వార్త వినగానే మట్టపల్లిలో విషాదఛాయలు అలుముకున్నాయి. ఆమె మృతి పట్ల ఆలయ ఈఓ, అర్చకులు, స్థానికులు సంతాపం తెలిపారు.

మాజీ ఎమ్మెల్యే పద్మావతి పరామర్శ

హుజూర్‌నగర్ : మట్టపల్లి దేవస్థానం అనువంశిక చైర్మన్ దివంగత చెన్నూరు నరసింహారావు సతీమణి అనసూయమ్మ హుజూర్‌నగర్‌లో శుక్రవారం మృతి చెందారు. ఆమె మృతదేహాన్ని టీపీసీసీ ఉపాధ్యక్షురాలు, కోదాడ మాజీ ఎమ్మెల్యే పద్మావతి సందర్శించి పూలమాల వేసి నివాళులర్పించారు. కుటంబసభ్యులను పరామర్శించారు. అదేవిధంగా పట్టణంలో గుండెపోటుతో మృతి చెందిన కాంగ్రెస్ నాయకుడు దేవరం పాపిరెడ్డి మృతదేహంపై పూలమాల వేసి నివాళులర్పించారు. ఆమె వెంట కాంగ్రెస్ నాయకులు తన్నీరు మల్లికార్జునరావు, బి.గిరిబాబు, కె.శ్రవణ్, వై.వీరబాబు, పి.అంజిరెడ్డి, రేపాకుల కోటయ్య, జి.రాములు, జ్ఞానయ్య, వి.వెంకన్న, ఎస్.మోహన్ రావు, డి.జగన్, రాము, డి.రామ్మూర్తి పాల్గొన్నారు.

మఠంపల్లి జెడ్పీటీసీ పరామర్శ..

చెన్నూరు అనసూయ మృతదేహాన్ని మఠంపల్లి జెడ్పీటీసీ బి.జగన్‌నాయక్ సందర్శించి పూలమాల వేసి నివాళులర్పించారు. బాధిత కుటుంబసభ్యులను పరామర్శించారు. నగేష్ రాథోడ్, వెంకటేశ్వర్లు, తులసిరాం, రాములు, నాగరాజు, అలీ తదితరులు పాల్గొన్నారు.

మిషన్ భగీరథ పనులు పూర్తిచేయాలి



సమావేశంలో మాట్లాడుతున్న ఎంపీపీ వెంకటరెడ్డి

హుజూర్‌నగర్ (చింతలపాలెం) : మిషన్ భగీరథ పనులను త్వరితగతిన పూర్తి చేయాలని ఎంపీపీ కె.వెంకటరెడ్డి అన్నారు. శుక్రవారం చింతలపాలెంలోని మండల ప్రజా పరిషత్తు కార్యాలయంలో మండల సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. వేసవిని దృష్టిలో ఉంచుకుని మండలంలో మిషన్ భగీరథ పనులను వెంటనే పూర్తిచేయాలని అన్నారు. మండల ప్రజలకు స్వచ్ఛమైన తాగునీటిని అందుబాటులోకి తేవాలని ఆయన గ్రిడ్ అధికారులకు సూచించారు. కంటి వెలుగు కార్యక్రమంపై సర్పంచ్‌లు, ఎంపీటీసీలు గ్రామాలలో విస్తృత ప్రచారం చేయాలని కోరారు. ఈ సందర్భంగా వివిధ శాఖల అధికారులు తమ ప్రగతి నివేదికలను చదివి వినిపించారు. కార్యక్రమంలో వైస్ ఎంపీపీ పి.శ్రీనివాసరావు, ఎంపీడీఓ గ్యామా, తహసీల్దార్ వాజీద్, ఎంపీటీసీలు, సర్పంచ్‌లు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

క్యాట్ ఒలింపియాడ్‌లో ‘శ్రీ చైతన్య’ సత్తా



కోదాడఅర్బన్ : ప్రతిభ చాటిన విద్యార్థులతో హెచ్ఎం, డీన్, ఉపాధ్యాయులు



హుజూర్‌నగర్ : ప్రతిభ చూపిన శ్రీ చైతన్య స్కూల్ విద్యార్థులు

కోదాడఅర్బన్ : జాతీయ స్థాయిలో ఇటీవల నిర్వహించిన క్యాట్ (నాలెడ్జ్ ఎసెస్‌మెంట్ ఎగ్జాం)లో కోదాడకు చెందిన శ్రీ చైతన్య రెసిడెన్షియల్ క్యాంపస్ విద్యార్థులు సత్తా చాటారు. వివిధ క్యాటగిరిలో ఒక విద్యార్థి రూ.3వేలు, ఇద్దరు విద్యార్థులు రూ.2వేలు, 22మంది విద్యార్థులు రూ. వెయ్యి నగదు, మరికొందరు విద్యార్థులు మెరిట్ సర్టిఫికెట్స్ అందుకున్నట్లు ప్రధానోపాధ్యాయుడు గోపా ల్ స్వామి తెలిపారు. ఈ సందర్భంగా ఉత్తమ ఫలి తాలు సా ధించిన విద్యార్థులను పాఠశాల ఆర్‌వి వెంకటయ్య, డీన్ శేఖర్, ఉపాధ్యాయులు అభినందించారు.

హుజూర్‌నగర్ : నాలెడ్జ్ అసెస్మెంట్ టెస్ట్ (క్యాట్) లెవెల్– 2 ఫలితాలలో హుజూర్‌నగర్‌లోని శ్రీ చైతన్య స్కూల్ విద్యార్థులు ఉత్తమ ప్రతిభ కనబరిచినట్లు హెచ్ఎం పీవీ రమణారావు శుక్రవారం తెలిపారు. ఈ సందర్భంగా విద్యార్థులను ఆయన అభినందించి మాట్లాడారు. క్యాట్ లెవెల్– 2లో 7వ తరగతి విద్యార్థులు ఎస్.సాకేత్, టి.సత్యశ్రీ రూ.వెయ్యి క్యాష్ అవార్డు, మెడల్, మెరిట్ సర్టిఫికెట్లు సాధించినట్లు చెప్పారు. 17 మంది విద్యార్థులు సర్టిఫికెట్లతో పాటు జ్ఞాపికలను అందుకోగా మరో 13 మంది మెరిట్ సర్టిఫికెట్లను పొందినట్లు ఆయన తెలిపారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు, సిబ్బంది ఉన్నారు.


సీఎంఆర్‌ఎఫ్ చెక్కుల పంపిణీ

నేరేడుచర్ల : మండలంలోని కందులవారిగూడెం గ్రామానికి చెందిన పోలిశెట్టి శంకర్, రమణారెడ్డిలకు సీఎంఆర్‌ఎఫ్ చెక్కులు మంజూరయ్యాయి. వీటిని ఎంపీపీ లకుమళ్ల జ్యోతి, బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు అరిబండి సురేష్‌బాబు శుక్రవారం లబ్ధిదారులకు అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడారు. కార్యక్రమంలో సర్పంచ్ వేము ప్రియాంక, నాయకులు శ్రీనివాస్, సుదర్శన్, నాగరాజు, గురువయ్య, నాగునాయక్, లచ్చిరెడ్డి, నాగరాజు తదితరులున్నారు.

సీఎం రిలీఫ్ ఫండ్ పేదలకు వరం

హుజూర్‌నగర్‌రూరల్ : సీఎం రిలీఫ్ ఫండ్ పేదలకు వరం లాంటిదని ఎంపీటీసీ చీకూరి రాజారావు అన్నారు. శుక్రవారం మండలంలోని గోపాలపురంలో లబ్ధిదారుడు చీకూరి సోమయ్యకు మంజూరైన రూ.36 వేల విలువ గల సీఎంఆర్‌ఎఫ్ చెక్కును అందజేసి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో బీఆర్‌ఎస్ పార్టీ మండల యూత్ అధ్యక్షుడు వీరమల్ల సుందరయ్య, గ్రామ శాఖ అధ్యక్షుడు హుస్సేన్‌మియా, రాఘవయ్య, తదితరులు పాల్గొన్నారు.

జీపీ కార్మికుల ఆందోళన



మాట్లాడుతున్న సీఐటీయూ జిల్లా నాయకుడు యాకుబ్

గరిడేపల్లి : గ్రామ పంచాయతీ కార్మికుల వేతనాలు పెంచాలని సీఐటీయూ జిల్లా నాయకుడు యాకుబ్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈమేరకు శుక్రవారం గరిడేపల్లి గ్రామ పంచాయతీ వద్ద కార్మికులతో కలిసి ఆందోళన చేపట్టి అనంతరం మాట్లాడారు. గత నాలుగు నెలలుగా కార్మికుల వేతనాలు పెండింగ్‌లో ఉండడంతో వారు ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. గ్రామ పంచాయతీ కార్మికులకు పారిశుద్ధ్య సామగ్రి కూడా ఇవ్వలేని పరిస్థితిలో ప్రభుత్వం ఉందా అని ప్రశ్నించారు. నాయకులు సైదులు, మౌలానా, మరియమ్మ, నరసయ్య, భిక్షం, సైదులు, లక్ష్మి, నరసమ్మ, వెంకటరత్నం, దామోదర్ పాల్గొన్నారు.

‘కంటి వెలుగు’ను విజయవంతంగా నిర్వహించాలి



అనంతగిరి : కంటి వెలుగు కార్యక్రమాన్ని పరిశీలిస్తున్న ప్రత్యేక అధికారి డాక్టర్ కళ్యాణ్ చక్రవర్తి



హుజూర్‌నగర్ : కంటి వెలుగు శిబిరంలో వివరాలు తెలుసుకుంటున్న డిప్యూటీ డీఎంహెచ్ఓ

అనంతగిరి : కంటి వెలుగును విజయవంతంగా నిర్వహించాలని కంటివెలుగు జిల్లా ప్రత్యేక అధికారి డాక్టర్ కళ్యాణ్ చక్రవర్తి అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో కంటి వెలుగు కార్యక్రమాన్ని ఆయన పరిశీలించి మాట్లాడారు. ఆస్పత్రికి వచ్చిన ప్రతి ఒక్కరికి కంటి పరీక్షలు నిర్వహించాలని సూచించారు. కార్యక్రమంలో రంజిత్ కుమార్‌రెడ్డి , హెల్త్ అసిస్టెంట్ యతాకుల మధుబాబు, సూపర్‌వైజర్ ఉపేందర్, కృష్ణవేణి, శాంతాకుమారి, ఏఎన్ఎంలు, ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు.

వల్లాపురంలో..

నడిగూడెం : మండలంలోని వల్లాపురం గ్రామంలో శుక్రవారం కంటి వెలుగు కార్యక్రమం కొనసాగింది. కంటి పరీక్షలు నిర్వహించి అవసరమైన వారికి కళ్లజోడ్లు పంపిణీ చేశారు. డాక్టర్ లక్ష్మీప్రసన్న, కంటి వెలుగు ప్రత్యేక వైద్యాధికారిణి హరిత, వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

చిలుకూరు మండలంలో..

చిలుకూరు : మండల కేంద్రంతో పాటు బేతవోలులో శుక్రవారం కంటి వెలుగు కార్యక్రమం కొనసాగింది. ఇందులో భాగంగా ప్రజలకు కంటి పరీక్షలు నిర్వహించి, చూపు లోపం ఉన్న వారికి కళ్లజోడ్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఎంపీడీఓ ఈదయ్య, ఎంపీఓ పాండు యాదవ్, సీహెచ్ఓ వినోద్, కళ్ల డాక్టర్ రాజేందర్, హెల్త్ అసిస్టెంట్ శ్రీనివాస్, వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

నేరేడుచర్ల వ్యవసాయ మార్కెట్ యార్డులో..

నేరేడుచర్ల : నేరేడుచర్ల, పెంచికల్‌దిన్న ఆరోగ్య కేంద్రాల పరిధిలో కంటి వెలుగు శిబిరం రెండో రోజు శుక్రవారం కొనసాగింది. నేరేడుచర్లలోని వ్యవసాయ మార్కెట్ కమిటీ కార్యాలయంతోపాటు, 5వ వార్డులో 124 మందికి కంటి పరీక్షలు నిర్వహించగా 45 మందికి కంటి అద్దాలు అందజేశారు. 22 మందికి కంటి ఆపరేషన్లు చేయాల్సి ఉందని గుర్తించారు. ఈ శిబిరాన్ని జిల్లా మలేరియా అధికారిని సాహితి పరిశీలించారు. కార్యక్రమంలో వైద్యాధికారిని నాగిని, కమిషనర్ వెంకటేశ్వర్లు, మేనేజర్ అశోక్‌రెడ్డి, సూపర్‌వైజర్ శ్యాంసుందర్‌రెడ్డి తదితరులున్నారు.

మోతె మండలంలో..

మోతె : మండల కేంద్రంతో పాటు ఉర్లుగొండ గ్రామంలో శుక్రవారం కంటి వెలుగు కార్యక్రమం కొనసాగింది. ఈ సందర్భంగా పీహెచ్‌సీ డాక్టర్లు శివప్రసాద్, నాగరాజు మాట్లాడారు. ప్రజలకు కంటి పరీక్షలు నిర్వహించి అవసరమైన వారికి అద్దాలు, మందులు అందజేసినట్లు తెలిపారు. కార్యక్రమంలో ఎంపీఓ హరిసింగ్‌నాయక్, ఉర్లుగొండ సర్పంచ్ అనిత, మోతె సర్పంచ్ మెట్టు అలివేలు, ఎంపీటీసీలు, పీహెచ్ఎన్ సీత, సూపర్‌వైజర్ కమలమ్మ, ఆరోగ్య సిబ్బంది, ఆశ వర్కర్లు తదితరులు పాల్గొన్నారు.

ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి

మునగాల : కంటి వెలుగును ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఎంపీడీఓ బి.వెంకటేశ్వర్లు కోరారు. శుక్రవారం మండలంలోని రేపాల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని కంటి వెలుగు శిబిరాన్ని ఆయన తనిఖీ చేశారు. కార్యక్రమంలో ఎంపీఓ భూపాల్‌రెడ్డి, వైద్యాధికారి శ్రీశైలం, కంటివెలుగు జిల్లా అధికారి డా.నజియా, క్యాంపు మెడికల్ ఆఫీసర్ బి.వైష్ణవి, హెల్త్ సూపర్‌వైజర్లు శ్రీనివాస్, వినోద, హెల్త్ అసిస్టెంట్ లింగం రామకృష్ణ, లింగయ్య, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

150 మందికి కంటి పరీక్షలు..

మునగాల : మండలంలోని రేపాల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో కంటివెలుగు కార్యక్రమం శుక్రవారం కొనసాగింది. ఈ సందర్భంగా పీహెచ్‌సీ వైద్యాధికారి ఎల్ల శ్రీశైలం మాట్లాడారు. శిబిరానికి వచ్చిన 150 మందికి పరీక్షలు నిర్వహించనట్లు తెలిపారు. వీరిలో దగ్గరి చూపుతో బాధపడుతున్న 53 మందికి రీడింగ్ అద్దాలు పంపిణీ చేసినట్లు తెలిపారు. ఆరుగురికి ఆపరేషన్ చేయాలని గుర్తించామని తెలిపారు. వైద్యశిబిరాన్ని ఎంపీడీఓ వెంకటేశ్వర్లు, జిల్లా ప్రోగ్రాం అధికారి డా.నాజియా సందర్శించినట్లు తెలిపారు. కంటివెలుగు క్యాంపు మెడికల్ ఆఫీసర్ బి.వైష్ణవి, హెల్త్ సూపర్‌వైజర్లు శ్రీనివాస్, వినోద, హెల్త్ అసిస్టెంట్ లింగం రామకృష్ణ, లింగయ్య, ఆప్మాల్మిక్ టెక్నీషియన్ రమేష్, డీఈఓ శైలజ తదితరులు పాల్గొన్నారు.

ప్రజలు ఇబ్బందులు పడకుండా చూడాలి

హుజూర్‌నగర్ : కంటి వెలుగు శిబిరానికి వచ్చే ప్రజలు ఇబ్బందులు పడకుండా జాగ్రత్తలు తీసుకోవాలని డిప్యూటీ డీఎంహెచ్ఓ డాక్టర్ ఎండీ నిరంజన్ అన్నారు. హుజూర్‌నగర్‌లోని నాల్గొవ వార్డులో ఏర్పాటు చేసిన కంటి వెలుగు శిబిరాన్ని శుక్రవారం ఆయన తనిఖీ చేశారు. ఈ సందర్భంగా వివరాలను అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో మండల వైద్యాధికారి డాక్టర్ పుష్పలత, డాక్టర్ సుష్మ, క్యాంపు సూపర్‌వైజర్ ఇందిరాల రామకష్ణ, విజయలక్ష్మి, మల్లిక, శివ, ఆశ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

కంటి పరీక్ష చేయించుకున్న ఏపీ వాసులు



కొమరబండలో కంటి పరీక్ష చేయించుకుంటున్న ఏపీ వాసి

కోదాడ రూరల్ : కోదాడ పరిధిలోని కొమరబండ కేఎల్‌ఆర్ కాలనీకి బంధువుల ఇంటికి వచ్చిన ఏపీలోని వైజాగ్‌కు చెందిన కల్లెంపూడి ద్వారకానాథ్, విజయలక్ష్మీ దంపతులు కంటివెలుగు శిబిరానికి వచ్చి పరీక్ష చేయించుకున్నారు. ఈ పరీక్ష ద్వారకానాథ్ ఎడమ కంటి సమస్యను వైద్యులు గుర్తించి మందులు అందజేశారు. అదే విధంగా.. ఇప్పటికే రెండు సార్లు కంటి శస్త్ర చికిత్స చేయించుకున్న విజయలక్ష్మీ ఈ శిబిరంలో స్థానిక వైద్యుల సూచనల మేరకు అవసరైన మందులు తీసుకున్నారు. ఈ పథకం బాగుందని సీఎం కేసీఆర్, వైద్య ఆరోగ్యశాఖ మంత్రి హరీ ష్‌రావుకు ఆ దంపతులు కృతజ్ఞతలు తెలిపా రు. ఈ సందర్భంగా వైద్య సిబ్బందిని వారు సన్మానించారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ మామిడి పద్మావతి, డాక్టర్ జ్యోత్స్న, మామిడి రామారావు, ఏఎన్ఎం నీరజ, చలిగంటి నర్సయ్య, సంపెట రామయ్య, వైద్య సిబ్బంది ఉన్నారు.

వెట్టిచాకిరీ నుంచి విముక్తి కల్పించాలి

నేరేడుచర్ల : నేరేడుచర్ల మున్సిపాలిటీలో పనిచేస్తున్న మెప్మా రిసోర్స్ పర్సన్లకు వెట్టిచాకిరీ నుంచి విముక్తి కల్పించాలని బీఎస్పీ సూర్యాపేట జిల్లా ఇన్‌చార్జ్ రాపోలు నవీన్ అన్నారు. శుక్రవారం ఆయన నేరేడుచర్ల మున్సిపల్ కార్యాలయ ఆవరణలో మాట్లాడుతూ రాష్ట్రంలోని దొరల పాలనలో కాంట్రాక్ట్, అవుట్ సోర్సింగ్ వారితో వెట్టిచాకిరీ చేయిస్తూ నెలకు రూ.6వేలు మాత్రమే వేతనాలుగా చెల్లిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. రిసోర్స్ పర్సన్ల వేతనాలు పెంచేంత వరకు బీఎస్పీ ఆధ్వర్యంలో ఆందోళనలు చేపడతామన్నారు. కార్యక్రమంలో బీఎస్పీ నియోజకవర్గ అధ్యక్షుడు కొండమీద నర్సింహారావు, ఉపాధ్యక్షుడు చిలకరాజు రామస్వామి, ట్రెజరర్ సయ్యద్ హుస్సేన్, రమేష్, సతీష్‌రెడ్డి, కరుణాకర్, నాగార్జున, బాలు తదితరులున్నారు.

మద్దతు ధర గ్యారెంటీ చట్టం తేవాలి

హుజూర్‌నగర్ : రైతులు పండించిన పంటలకు మద్దతు ధర గ్యారెంటీ చట్టాన్ని అమలు చేయాలని తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు కె.శ్రీనివాస్, రాష్ట్ర ఉపాధ్యక్షుడు కె.సూర్యనారాయణ కోరారు. కేంద్ర ప్రభుత్వం రైతు వ్యతిరేక చట్టాలను అమలు చేయవద్దని కోరుతూ ఈనెల 26న కలెక్టరేట్‌ల వద్ద నిర్వహించే ధర్నాకు సంబంధించిన కరపత్రాన్ని శుక్రవారం హుజూర్‌నగర్‌లో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. రైతులకు ఇచ్చిన హామీలు అమలు చేయడంలో కేంద్ర ప్రభుత్వం విఫలమైందని ఆరోపించారు. స్వామినాథన్ కమిటీ సిఫారసులు వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో ఆ సంఘం నాయకులు వాసుదేవరావు, కృష్ణ, నాగేశ్వరరావు, గురుస్వామి, చిన్న కాశయ్య, వెంకటేశ్వర్లు, లింగయ్య తదితరులు పాల్గొన్నారు.

గుంతలమయంగా ఆర్‌అండ్‌బీ రోడ్లు

కోదాడఅర్బన్ : కోదాడ మున్సిపాలిటీ చుట్టూ కేంద్ర ప్రభుత్వ నిధులతో జాతీయ రహదారులు మణిహారంలా మారుతుంటే పట్టణంలోని ఆర్‌అండ్‌బీ రోడ్లు మాత్రం గుంతలమయంగా ఉన్నాయని బీజేపీ జిల్లా కార్యవర్గ సభ్యుడు సాతులూరి హనుమంతరావు అన్నారు. శుక్రవారం కోదాడలో ఆయన విలేకరులతో మాట్లాడారు. పట్టణంలోని గతుకుల రోడ్లపై బీఆర్‌ఎస్ ప్రజాప్రతినిధులు నిత్యం తిరుగుతున్నా, వాటిని పట్టించుకోని దుస్థితి నెలకొందని అన్నారు. విద్యార్థులను ప్రతిరోజు స్టడీ అవర్స్, ట్యూషన్స్‌కు తీసుకెళ్తున్న తల్లిదండ్రులు గుంతల రోడ్లలో ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. విద్యార్థులకు పరీక్ష సమయం దగ్గర పడుతున్నందున ఇప్పటికైనా ప్రజాప్రతినిధులు, అధికారులు కళ్లు తెరిచి పట్టణంలోని రోడ్లను బాగు చేయాలన్నారు.

బీసీలను అణగదొక్కుతున్న కేంద్ర ప్రభుత్వం

గరిడేపల్లి : రెండు లక్షల కోట్ల రూపాయల వ్యయంతో కేంద్ర ప్రభుత్వం బీసీ సబ్ ప్లాన్‌ను ఏర్పాటు చేయాలని బీసీ హక్కుల సాధన సమితి రాష్ట్ర ఉపాధ్యక్షుడు దూళిపాల ధనుంజయనాయుడు కోరారు. శుక్రవారం స్థానికంగా విలేకరులతో మాట్లాడారు. కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత బీసీలను అణగతొక్కుతుందని ఆరోపించారు. బీసీ ఉద్యమకారులతో ఒక ఉన్నత స్థాయి కమిటీ వేయాలని, ఈ కమిటీ దేశ వ్యాప్తంగా పర్యటించి బీసీలు ఎదుర్కొంటున్న సమస్యలపై పూర్తి స్థాయిలో అధ్యాయనం చేసి సమగ్ర నివేదిక ఇచ్చే విధంగా చూడాలన్నారు. కేంద్రం బీసీ మంత్రిత్వశాఖను ఏర్పాటు చేసి రెండు లక్షల కోట్ల రూపాయలతో బీసీలకు ప్రత్యేక అభివద్ధి కార్యక్రమాలు చేపటాలన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కూడా బీసీల పట్ల పూర్తిగా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుందన్నారు.


బహుమతులు ప్రదానం



విజేతలకు బహుమతులు అందజేస్తున్న సర్పంచ్ కరుణాసాగర్‌రెడ్డి

మోతె : మండలంలోని బుర్కచర్లలో బీబీఎస్ యూత్ ఆధ్వర్యంలో నిర్వహించిన జిల్లా స్థాయి క్రికెట్ టోర్నమెంట్‌లో గెలుపొందిన విజేతలకు శుక్రవారం సర్పంచ్ దాచపల్లి కరుణాసాగర్‌రెడ్డి బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో దాతలు, క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు.

మఠంపల్లిలో పశువైద్య శిబిరం



శిబిరాన్ని ప్రారంభిస్తున్న ప్రజాప్రతినిధులు, అధికారులు

మఠంపల్లి : మండల కేంద్రంలోని పశువైద్యశాలలో శుక్రవారం ఉచిత పశువైద్య శిబిరం నిర్వహించారు. సుమారు 53 గేదెలు, 8 ఆవులకు గర్భకోశ పరీక్షలు నిర్వహించారు. అనంతరం పాడిపశువుల యజమానులకు పశుపోషణపై అవగాహన కల్పించారు. ఉప సర్పంచ్ కిరణ్‌యాదవ్, పశువైద్యాధికారులు డాక్టర్ శంకర్, డాక్టర్ శ్రీనివాసరెడ్డి, సురేష్, నీటి సంఘం మాజీ చైర్మన్ శేషిరెడ్డి, గోపాలమిత్రులు పాల్గొన్నారు.

నేడు చౌటపల్లిలో..

మండలంలోని చౌటపల్లిలో మైహోం సిమెంట్ పరిశ్రమ సహకారంతో శనివారం ఉచిత మెగా పశువైద్య శిబిరం నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు.